పుడమి తల్లి సేవలో.. స్వయం ఉపాధి బాటలో..

అటు వ్యవసాయం ఇటు బయోరిసోర్స్ కేంద్రాల నిర్వహణ ● సొంత ఊరిలోనే ఆదాయార్జనలో మహిళా రైతులు

ఈనాడు, నరసరావుపేట

ఒక్క వ్యవసాయమే కాదు.. అనుబంధంగా వ్యాపారం కూడా చేస్తామని నిరూపిస్తున్నారు పల్నాడు జిల్లా మహిళా రైతులు. ఒకపక్క ప్రకృతి వ్యవసాయం చేస్తూనే మరోపక్క సాగుకు అవసరమయ్యే ఇన్‌పుట్స్ తయారీ కేంద్రాలైన బయో రిసోర్స్ సెంటర్లు (బీఆర్‌సీ) నిర్వహిస్తూ నెలవారీ ఆదాయం సంపాదిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సొంతూరులోనే ఉపాధి ఎలా పొందవచ్చో చేసి చూపిస్తున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..

కరోనా తర్వాత పూర్తిగా..

నాలుగెకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మొక్కజొన్న, కంది, కూరగాయలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్నా. కరోనా ఉధృతి చూసిన తర్వాత పూర్తిగా పురుగు మందుల్లేని పంట ఉత్పత్తులు వాడాలని నిర్ణయించుకున్నాం. అలా ఏడేళ్లుగా సేంద్రియ పద్ధతిలో పంటలు పండిస్తున్నా. మూడేళ్లుగా బయోరిసోర్స్ సెంటర్ నడుపుతున్నా. నెలకు రూ.10 వేల ఆదాయం వస్తోంది. రసాయన ఎరువులు వేయకుండా పండిస్తుంటాం కాబట్టి వినియోగదారులు మా దగ్గరకే వచ్చి కొనుగోలు చేస్తుంటారు.

- రమాదేవి, లేమల్లె, అమరావతి మండలం

నెలకు రూ.30 వేల ఆదాయం

మొదట్లో నాకు కీళ్లనొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలుండేవి. రసాయనిక ఎరువుల్లేని పంట ఉత్పత్తులు వాడాలని వైద్యులు సూచించారు. ఐదేళ్ల కిందట ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి పంట పండించి.. బియ్యం వాడాక మెల్లగా ఆరోగ్యం కుదుటపడింది. మా పొలం కోసం కషాయాలు, ఘన జీవామృతాలు తయారు చేసుకునేదాన్ని. క్రమేణా పక్క రైతులకు తయారుచేసి ఇచ్చేదాన్ని. ప్రస్తుతం బీఆర్‌సీ నడుపుతూ నెలకు రూ.30 వేల ఆదాయం ఆర్జిస్తున్నా. ఒక ఎకరంలో వరి, మరో ఎకరంలో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నా. **- సరస్వతి, గంగిరెడ్డి పాలెం, బెల్లంకొండ మండలం**

ప్రభుత్వం తరఫున..

మొదట్లో నేను సొంతంగా ఘన జీవామృతాలు, కషాయాలు తయారు చేసి సొంత పొలానికి వాడేదాన్ని. ఊళ్లో రైతులకు అమ్మేదాన్ని. ప్రస్తుతం మా కష్టం చూసి ప్రభుత్వమే రాయితీతో బయో రిసోర్స్ సెంటర్ కేటాయించింది. ఏడాదిగా ప్రభుత్వం తరఫున కషాయాలు, జీవామృతాలను రైతులకు సరఫరా చేస్తున్నాం. ఆరెకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మిర్చి, కూరగాయలు పండిస్తున్నా. **- కోటేశ్వరమ్మ, ఉన్నవ, యడ్లపాడు మండలం**

ఆరు నెలల్లోనే..

రెండు సంవత్సరాలుగా మా ఊరిలోని రైతులకు ఘన జీవామృతాలు, కషాయాలు తయారు చేసి అమ్మేదాన్ని. శిక్షణ తీసుకుని ఆరు నెలలుగా పూర్తిస్థాయిలో బయో రిసోర్స్ సెంటర్ నడుపుతున్నా. పెద్ద మొత్తంలో సరఫరా చేయడం ద్వారా ఆరు నెలల్లోనే రూ.1.60 లక్షల టర్నోవర్ వచ్చింది. మాకుంది అరెకరమే. ఇందులో కూరగాయలు పండిస్తా. ఎకరం కౌలుకు తీసుకుని అందులో వరి పండిస్తుంటా. **- ఆదిలక్ష్మి, ఈపూరు**

అక్షర సేద్యానికి అరుదైన గౌరవం

యడ్లపాడు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత నిరుపేద చిన్నారులకు అంతర్జాతీయ బోధన చేరువ చేస్తున్న విద్యావేత్త **పోపూరి అనంతలక్ష్మి**ని జన విజ్ఞాన వేదిక అందించే ప్రతిష్టాత్మక 'స్త్రీశక్తి' అవార్డు వరించింది. సమాజ వికాసంలో మహిళల పాత్రను అభినందిస్తూ క్లారా జట్కిన్ స్ఫూర్తితో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 32 మంది ధీర వనితలను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. యడ్లపాడులో 'విద్యావనం' పేరిట వినూత్నంగా పాఠశాల నడుపుతున్న ఆమె విద్యా సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రకటించింది. అంతర్జాతీయ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్యను 3 నుంచి 6 ఏళ్ల వయసున్న పేద చిన్నారులకు నామమాత్రపు ఫీజుతోనే అందిస్తూ విద్యార్థుల్లో స్వీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందిస్తున్నారు. ఆదివారం గుంటూరులోని ఎన్జీవో కల్యాణ మండపంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ పి.విజయ చేతుల మీదుగా క్లారా జెట్కిన్ పేరిట అవార్డు అందుకోనున్నారు. ఆమె సేవలు భవిష్యత్తులో మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల డాక్టర్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల డాక్టర్ వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **అన్ని కులాల డాక్టర్స్** వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (8 మార్చి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు కార్యాలయం, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

ప్రభుత్వ పథకాల లక్ష్యాలు సాధించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు అనుమతించిన యూనిట్లను నెలాఖరులోగా నూరు శాతం ప్రారంభం అయ్యేలా చూడాలని కలెక్టర్ కృతికాశుక్లా బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరిశ్రమలకు సింగిల్ డెస్క్ ద్వారా అనుమతులు ఇచ్చే అంశంపై చర్చించారు. గత నవంబరులో భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న వారు ప్రాజెక్టు స్థాపనలో జాప్యం నివారించేందుకు తీసుకోవాలని చర్యలపై చర్చించారు. ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహించే పీఎం విశ్వకర్మ ప్రదర్శన, వ్యాపార మేళా, 21, 28 తేదీల్లో జిల్లాస్థాయి ర్యాంపు కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని చెప్పారు. సమావేశంలో విద్యుత్తు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులను చేయడమే ధ్యేయం

శావల్యాపురం: చదువుకు వయస్సుతో సంబంధం లేదని, ప్రతి ఒక్క వయోజనుడు తప్పనిసరిగా చదవడం, రాయడం నేర్చుకోవాలని ఉపాధి హామీ పథకం పీడీ పి.సిద్దలింగమూర్తి తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా శావల్యాపురం బీసీ కాలనీలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శనివారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే అక్షరాంధ్ర రాత పరీక్షల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తీరిక ఉన్న సమయంలో పరీక్ష కేంద్రం వద్దకు వచ్చి పరీక్ష రాయాలని సూచించారు. జిల్లా మొత్తం మీద 1,27,627 మంది పరీక్షకు హాజరు కానున్నారని, వారిలో ఉపాధి హామీ పథకం నుంచి 27 వేల మంది కూలీలు ఉన్నారన్నారు. ఆయన వెంట ఏపీవో పి.ఆంజనేయరాజు, క్షేత్ర సహాయకుడు చెరుకూరి బాలకృష్ణ, యానిమేటర్ ఎ.రేణుక ఉన్నారు.

10లోపు టీఐఎస్ పోర్టల్‌లో సమాచారం ధ్రువీకరించాలి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు ఈనెల 10లోపు టీఐఎస్ పోర్టల్‌లో సమాచారం నమోదు చేసి ధ్రువీకరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లి శ్రీనివాసరెడ్డి సూచించారు. ధ్రువీకరించిన తరువాత సంబంధిత ఎంఈవోతో డిక్లరేషన్‌పై సంతకం చేయించి సమర్పించాలన్నారు. ఇంకా టీఐఎస్‌లో సమాచారం ధ్రువీకరించని ఉపాధ్యాయులు ఈ నెల 10 లోపు పూర్తిచేయాలన్నారు.

తాత్కాలిక సీనియారిటీ జాబితా.. జోన్-2 పరిధిలోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు పూర్వపు జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్‌ల నుంచి గ్రేడ్-2 హెచ్ఎం పోస్టులకు తాత్కాలిక సీనియారిటీ జాబితా గుంటూరు డీఈవో వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత డీఈవో కార్యాలయంలో తగిన ఆధారాలతో ఈనెల 13వ తేదీలోపు సమర్పించాలన్నారు.

అగ్నివీర్ (వాయు) రిక్రూట్‌మెంట్ ర్యాలీని సద్వినియోగం చేసుకోవాలి

నరసరావుపేట అర్బన్: భారత వైమానిక దళంలో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ-2026 నిర్వహిస్తున్నామని దానిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మహిళా అభ్యర్థులకు మార్చి 9న, పురుషులకు మార్చి 12వ తేదీన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు 2005 జులై నుంచి జనవరి 2, 2009 మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. అవివాహితులు అర్హులని తెలిపారు. వివరాలకు https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

పొలంలో మారణాయుధాలు స్వాధీనం

కారంపూడి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: పొలంలో మారణాయుధాలు స్వాధీనం చేసుకున్న ఘటన వెల్దుర్తి పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామంలోని ఓ రైతు పొలంలో మారణాయుధాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీలు చేశారు. ఆరు ఇనుపరాడ్లు, బరిశె, గొడ్డలి స్వాధీనం చేసుకున్నారు. పొలం యజమానిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సమాచారం. అతను గతంలో వైకాపా సానుభూతిపరుడు.

సాగరమాత ఉత్సవాలు.. తరలివచ్చిన భక్తులు

దివ్యబలిపూజలో గురువులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో సాగరమాత మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ, వాత్సల్యం భక్తులకు ప్రసాదించాలని నల్గొండ పీఠాధిపతులు డాక్టర్ కరణం ధమన్‌కుమార్ ప్రార్థించారు. సాగరమాత మహోత్సవాలను పురస్కరించుకొని జరిగిన సమష్టి దివ్యబలి పూజ, వాక్యపరిచర్యలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశుద్ధ దేవుడైన యేసు క్రీస్తుకు జన్మనిచ్చిన సాగరమాత (మరియమ్మ) ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉంటాయన్నారు. సాగరమాత విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్, గురుశ్రీ కాకుమాను కిరణ్‌సాగర్, గురుశ్రీ రాజవరపు అనిల్ కుమార్ దివ్యబలిపూజ, జపమాల, స్తుతి ఆరాధనలు నిర్వహించారు.

ప్రమాదవశాత్తు జారిపడిన గడ్డర్ తప్పిన ప్రమాదం

రోడ్డుపై పడిందిలా..

బొప్పూడి(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద బైపాస్ రహదారిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనుల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. శనివారం క్రేన్‌ల సాయంతో ఏర్పాటు చేస్తున్న సిమెంట్ గడ్డర్ ప్రమాదవశాత్తు జారి రోడ్డుపై పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈనెల 5న వంతెన పనులు చేపట్టగా పరిహారం చెల్లించకుండా చేయొద్దంటూ గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో జేసీ సంజనాసింహా శుక్రవారం బొప్పూడి వచ్చి పనులు ఆపొద్దని గ్రామస్థులకు సూచించారు. దీంతో గుత్తేదారు పనులను శనివారం ప్రారంభించారు. వంతెనకు ఓ వైపు గడ్డర్‌ను జాగ్రత్తగా ఏర్పాటు చేశారు. రెండో వైపు అమర్చే క్రమంలో క్రేన్ వైర్లు జారి గడ్డర్ కింద పడి దెబ్బతింది. దీంతో గుత్తేదారుకు రూ.25లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

హైబ్రిడ్ పద్ధతిలో బైపాస్ సర్జరీ

నరసరావుపేట అర్బన్: అరుదైన హైబ్రిడ్ పద్ధతిలో బైపాస్ సర్జరీ విజయవంతంగా నిర్వహించామని శ్రీదత్తా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఎండీ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు.. వినుకొండకు చెందిన నాసరయ్య గుండెనొప్పి, ఆయాసంతో బాధపడుతూ రక్తపోటు రికార్డుస్థాయిలో పడిపోయిన దశలో వైద్యశాలకు వచ్చారు. వైద్యులు పరీక్షలు చేసి గుండెకు రక్తం సరఫరా చేసే మూడు నాళాలు పూడిపోయినట్లు గుర్తించారు. వెంటనే బెలూన్ యాంజియోప్లాస్టీ ద్వారా పాక్షికంగా వాటిని శుభ్రం చేశారు. వారం రోజుల తర్వాత రోగికి బైపాస్ చికిత్స చేశారు. ఆయన కోలుకోవడంతో ఆయన బంధువులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ కృష్ణకాంత్



91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 – ఉ. 9
రాశి వాసి	ఉ. 9 – ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 – మ. 2
ఈవారం అతిథి	మ. 2 – సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 – రా. 7
#హాష్‌టాగ్	రా. 7 – రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 – తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

నూలుమిల్లుల్లో కార్డన్‌సెర్చ్

మాదకద్రవ్యాలు అరికట్టడమే లక్ష్యంగా..

కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని నూలుమిల్లుల్లో నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఉదయం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. నరసరావుపేట సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల నుంచి వచ్చిన 115 మంది పోలీసులు 12 బృందాలుగా విడిపోయి బోయపాలెం, యడ్లపాడు, తిమ్మాపురం, ఉన్నవ గ్రామాల్లోని 12 నూలు మిల్లుల్లోని కార్మికుల నివాస సముదాయాల్లో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. తర్వాత పోలీసులు మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలకు దూరంగా ఉంటామని కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో నరసరావుపేట డీఎస్పీ మాట్లాడుతూ.. నూలుమిల్లుల్లో ఒడిశా, బిహార్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు అధికంగా ఉన్నారన్నారు. తాజా తనిఖీల్లో ఎక్కడా మాదక ద్రవ్యాలు లభించలేదన్నారు. మత్తు పదార్థాల వాడకం, విక్రయాలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట గ్రామీణ సీఐ, శిక్షణ డీఎస్పీ జయకృష్ణ, ఎస్సైలు, సీఐలు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో ।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, రిటైల్ ధర - 177, చికెన్ విత్‌స్కిన్ - 257, చికెన్ స్కిన్‌లెస్ - 292.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 167, 176, 187 చికెన్ విత్ స్కిన్ - 324 చికెన్ స్కిన్‌లెస్ - 334.

బ్యాంక్ ఆఫ్ బరోడా - అరండల్‌పేట బ్రాంచ్
బేంక్ ఆఫ్ బడౌదా Bank of Baroda
31-4-391, 4/3, అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్ : 0863-2232513 Mail: VJGUNT@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-4ఎ (రూల్ 8(6) & 9(1) చూడగలరు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & అగ్రో వెంచర్స్, తరఫున పార్టనర్స్ : శ్రీ కంచర్ల ఆనందబాబు మరియు శ్రీమతి కంచర్ల విజయ కుమారి, నివాసము : 25-17-125 పాతది, 84-23-1955, కొత్తది 12/3, శ్రీనివాసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522004, **హామీదారులు : 1) శ్రీ కంచర్ల ఆనందబాబు (మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & అగ్రో వెంచర్స్ యొక్క పార్టనర్),** నివాసము : 25-16-85, ఫ్లాట్ నెం.204-బి, 2వ అంతస్తు, రిషీ వ్యాలీ అపార్ట్‌మెంట్, శ్రీనివాసరావుపేట, మెయిన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్- 522004, **మరొక చిరునామా : శ్రీ కంచర్ల ఆనందబాబు (మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & అగ్రో వెంచర్స్ యొక్క పార్టనర్),** నివాసము : భవ్య రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, కృష్ణా నగర్, 2వ లైను, రఘురాం చిల్డ్రన్ హాస్పిటల్ యొక్క ప్రక్క లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్, **2) శ్రీమతి కంచర్ల విజయ కుమారి (మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & అగ్రో వెంచర్స్ యొక్క పార్టనర్), భర్త : యు. బాలు,** నివాసము : డి.నెం.408, బి-బ్లాక్, టెంపుల్ బ్రీ పార్క్ అపార్ట్‌మెంట్, అంకిరెడ్డిపాలెం రోడ్, నల్లపాడు, గుంటూరు-522005, ఆంధ్రప్రదేశ్.	**ఆస్తి నెం.1 :** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడవి గ్రామపంచాయతీ ఏరియా, అడవి గ్రామము లోని డి.నెం.269/2 నందు ఎ.0.03 సెంట్ల విస్తీర్ణము అందులో డి.నెం.282 నందు మొత్తం ఎ.5.88 సెంట్ల విస్తీర్ణములో ఎ.2.62 సెంట్ల విస్తీర్ణము రెండు డి.నెంబర్లు కలుపుకొని ఒకే ఖండముగాగల భూమి ఎ.2.65 సెంట్ల విస్తీర్ణము బాపట్ల తహసిల్దార్ రీ సర్వే చేసిన తరువాత ది.22-06-2016 నాటి ఐడీన్ నెంబరు.649/2015-ఎ ప్రకారం డి.నెం.282 లోని ఎ.2.49 సెంట్ల విస్తీర్ణము, ది.23-12-2015 నాటి డి.టి.యల్.పి.నెం.6481/2/2015-16/జి ప్రకారం ప్లాట్ నెంబర్లు 51,52,53,54,55 లోని 1200 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు - 216 అ॥; **పడమర :** ప్లాట్ నెం.56 & 60 -216 అ॥; **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు - 50 అ॥; **దక్షిణం :** 40 అ॥ల వెడల్పుగల రోడ్డు - 50 అ॥. **ఆస్తి నెం.2 :** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడవి గ్రామ పంచాయతీ ఏరియా, అడవి గ్రామ డి.నెం.269/2 నందలి ఎ.0.03 సెంట్లు, డి.నెం.282 నందలి మొత్తం ఎ.5.88 సెంట్లులోని ఎ.2.62 సెంట్లు, బాపట్ల తహసిల్దార్ నిర్వహించిన ది.22-06-2016 నాటి రీ-సర్వే నందలి డి.నెం.649/2015-ఎ ప్రకారం రెండు డి.నెం.లు ఎక ఖండంగా గల ఎ.2.65 సెంట్లు, డి.నెం.282 నందలి ప్లాట్ నెం.61 లోని 244.44 చ॥గ॥లు, ప్లాట్ నెం.62 లోని 60 చ॥గ॥లు రెండు ప్లాట్లు కలిపి 304.44 చ॥గ॥ల విస్తీర్ణం మరియు అందులోని డాబా ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.63 -54అ॥లు, అక్కల రామిరెడ్డికి చెందిన ప్లాట్-64-44అ॥లు, 98అ॥లు, **దక్షిణం:** పెనుమచ్చ నాగరాజుకు చెందిన స్థలం-50అ॥లు, **పడమర:** పెనుమచ్చ నాగరాజుకు చెందిన స్థలం మరియు డొంక -44అ॥లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.62లోని కొంత భాగం స్థలం-40అ॥లు, **మరలా పడమర:** ప్లాట్ నెం.62లోని కొంత భాగం స్థలం-54అ॥లు, **మరలా ఉత్తరం:** 40అ॥ల వెడల్పు గల రోడ్డు-10అ॥లు. **ఈ హద్దుల మధ్య 304.44 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందులోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ నివాస గృహముతో సహా కలదు.**	ది.22-06-2024 నాటికి రూ. 1,81,38,650/- (అక్షరాల ఒక్క కోటి ఎనభైఒక్క లక్షల ముప్పైఎనిమిది వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే) ప్లస్ ది. 23-06-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ ఇతర ఛార్జీలు కలుపుకొని మరియు చెల్లించేనాట